News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :299 | ఖమ్మం | శుక్రవారం, డిసెంబర్ 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

యువ రాజసం

- 18 ఏళ్లకే పట్టాభిషేకం
- చెస్ ప్రపంచ సింహాసనంపై గుకేశ్
- పిన్నవయసు ఛాంపియన్‌గా రికార్డు
- డింగ్ లిరెన్‌పై విజయం

గుకేశ్‌కు రూ.11.45 కోట్ల నగదు బహుమతి విజేతగా నిలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు ట్రోఫీతో పాటు రూ.11.45 కోట్ల నగదు బహుమతి కూడా దక్కింది. రన్నరప్ లిరెన్ రూ.9.75 కోట్లు గెలుచుకున్నాడు. ఈ ఛాంపియన్‌షిప్ మొత్తం ప్రైజ్‌మనీ రూ.21.17 కోట్లు. ఒక గేమ్ గెలిచిన ప్లేయర్‌కి రూ.1.69 కోట్లు లభిస్తాయి. మూడు గేమ్‌లు నెగ్గిన గుకేశ్‌కు రూ.5.07 కోట్లు.. రెండు గెలిచిన లిరెన్‌కు రూ.3.38 కోట్లు దక్కాయి. మిగిలిన ప్రైజ్‌మనీని సమానంగా పంచారు.

వివరాలు 2లో..

చిన్నోడే కానీ బుర్రున్నోడు.. దమ్మున్నోడు! గుకేశ్ అద్భుతమే చేశాడు. ఒత్తిడిని అధిగమిస్తూ.. ప్రపంచ చెస్‌పై భారతీయులు ఆధిపత్యాన్ని చాటుతూ.. చిన్ననాటి స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. ఆఖరి రౌండ్లో డిఫెండింగ్ ఛాంపియన్ లిరెన్‌ను ఓడించిన 18 ఏళ్ల గుకేశ్.. అత్యంత పిన్నవయసు చెస్ ప్రపంచ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. దిగ్గజ ఆటగాడు గారీ కాస్పరోవ్ (22 ఏళ్లు) లికార్డును అతడు బద్దలు కొట్టాడు. చెస్ మేటి విశ్వనాథన్ ఆనంద్ (5సార్లు) తర్వాత జగజ్జేతగా నిలిచిన రెండో భారతీయుడిగా గుకేశ్ నిలిచాడు. ఉత్కంఠభరితంగా సాగిన ఆఖరి గేమ్‌లో నల్లపావులతో ఆడుతూ.. అతడు ఒత్తిడికి నిలిచిన తీరు అద్వితీయం.

రైతుకు బేడీలు!

గుండెనొప్పితో లగచర్ల నిందితుడి అస్వస్థత

బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకొచ్చిన పోలీసులు

వైద్య పరీక్షల అనంతరం జైలుకు తరలింపు

సంగారెడ్డి పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

సీఎం సీరియస్

లగచర్ల రైతుకు బేడీల ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై అధికారులను ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలను సహించేదిలేదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్.. తక్షణ విచారణకు ఆదేశం
- సంగారెడ్డి జైలర్ సస్పెన్షన్
- జైలు సూపరింటెండెంట్ సంతోష్‌రాయ్‌పై శాఖాపరమైన చర్యల కోసం లేఖ

వివరాలు 2లో..

అభివృద్ధి పనులకు అనుమతులిప్పించండి

- రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టుల పూర్తికి సహకరించండి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- ఆర్ఆర్ఆర్, మెట్రో రెండో దశ, మూసీ రివర్‌ఫ్రంట్‌లపై ఆయనతో చర్చ
- గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్‌లతోనూ ముఖ్యమంత్రి భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీలో ముగ్గురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. బంధువుల వివాహ కార్యక్రమం నిమిత్తం రాజస్థాన్‌కు వెళ్లిన ఆయన.. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న వెంటనే కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రహదారులు, భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన రహదారులు, మెట్రో రైలు ప్రాజెక్టు, సింగరేణికి బొగ్గు గనులు, కేంద్రీయ విద్యాలయాల

వివరాలు 2లో..

మాజీ సీఎం జగన్‌కు షాక్.. ఆ భూములు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

- సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ సర్కార్ నిర్ణయం
- మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు
- డిప్యూటీ సీఎం ఆదేశాలతో మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూముల పరిశీలన
- రెవన్యూ అధికారుల నివేదిక అనంతరం కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయం

వివరాలు 2లో..

ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి

- అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్
- భద్రతా బలగాలకు ఎదురుపడిన నక్సల్స్
- మావోయిస్టులకు మరోసారి తీవ్ర నష్టం
- కొనసాగుతున్న యాంటీ నక్సల్ ఆపరేషన్

ఛత్తీస్ గడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది, అబూజ్‌మడ్ అవీప్రాంతంలో పోలీసులకు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. అబూజ్‌మడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. భారీగా ఆయుధాలను, విప్లవసాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సమాచారం. వరస దెబ్బలు... మావోయిస్టులకు ఇటీవల వరస దెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో వరస ఎన్ కౌంటర్ లు జరుగుతున్నాయి. మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు

వివరాలు 2లో..

జనగాం సహా నాలుగు జిల్లాల కలెక్టర్లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వకపోవడంపై నోటీసులు
- జనగాం, యాదాద్రి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లకు నోటీసులు
- కోర్టు ధిక్కరణ ఎందుకు కాదో చెప్పాలంటూ నోటీసులు

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం విషయమై జనగాం సహా నాలుగు జిల్లాల కలెక్టర్లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.రైతు ఆత్మహత్యలపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై గత ఏడాది హైకోర్టులో విచారణ

వివరాలు 2లో..

ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు

- అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలని వెల్లడి
- మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..

గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్

వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ అమోదం

- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

వివరాలు 2లో..

ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు

- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వస్తారని భావిస్తున్నానన్న మంత్రి
- రైతుకు బేడీలు వేసి తీసుకువెళ్లడం సరికాదన్న మంత్రి
- అదానీ విషయంలో ఇక వివాదం వద్దని విజ్ఞప్తి



వివరాలు 2లో..

వైసీపీలో మరో వికెట్ డౌన్.. మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజీనామా



- ఉదయం పార్టీకి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాస్
- కాసేపటికే రాజీనామా చేసినట్టు ప్రకటించిన గ్రంధి శ్రీనివాస్
- రాజీనామా లేఖను జగన్ కు పంపించిన మాజీ ఎమ్మెల్యే

అధికారాన్ని కోల్పోయిన వైసీపీకి భారీ షాకులు తగులుతున్నాయి. ఆ పార్టీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఈరోజు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అవంతి రాజీనామా చేసిన కాసేపటికే మరో కీలక నేత పార్టీని వీడారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వైసీపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత

వివరాలు 2లో..

ఎవరి కోరిక సామీ: ప్రశాంత్ కిషోర్‌తో అల్లు అర్జున్ భేటీ..!?

- పొలిటికల్ ఎంట్రీ ఇస్తారా..?
- ముందు సోషల్ సర్వీస్ చేయాలన్న ప్రశాంత్ కిషోర్
- సినీ, రాజకీయ వర్గాల్లో చర్చ

రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో ప్రముఖ హీరో అల్లు అర్జున్ రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారా..? అన్న చర్చ మొదలైంది.

వివరాలు 2లో..

'లగచర్ల' రైతుకు సంకెళ్లు

వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితుడు, రైతు హీర్యానాయక్‌ను సంగారెడ్డి జైలు నుంచి సంకెళ్లతో ఆసుపత్రికి తరలించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ వ్యవహారంలో జైలర్ సంజీవరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మరోపక్క జైలు సూపరింటెండెంట్ సంతోష్‌రాయ్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తాకి లేఖ రాశారు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో గురువారం ఉదయం ఎస్కార్టు పోలీసులు హీర్యానాయక్‌ను సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆయనకు సంకెళ్లు వేసి ఉండటం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. ఈ ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఘటనపై ఆరా తీసిన ఆయన.. రైతుకు సంకెళ్లు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈమేరకు మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ సంగారెడ్డికి వెళ్లి విచారణ జరిపారు. కరుడగట్టిన లేదా పారిపోయే అవకాశమున్న నిందితులైతే తప్ప సంకెళ్లు వేసి తరలించొద్దని పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసినా ఎస్కార్ట్ పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించారు.లగచర్లలో అధికారులపై దాడి కేసులో అరెస్టయిన హీర్యానాయక్‌కు న్యాయస్థానం జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జిల్లా కందిలోని కేంద్ర కారాగారానికి తరలించారు. బుధవారం ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో జైలు అధికారులు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరీక్షల అనంతరం ఇబ్బందేమీ లేదని వైద్యులు చెప్పడంతో తిరిగి జైలుకు తీసుకెళ్లారు. గురువారం ఉదయం మళ్లీ ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో మరోసారి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆయన చేతికి సంకెళ్లు వేసి ఉండటం విమర్శలకు దారితీసింది. మెరుగైన వైద్యం కోసం ఆయన్ను అక్కణ్నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి.. అనంతరం నిమ్స్‌కు తరలించారు. ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని నిమ్స్ వైద్యులు వెల్లడించారు.

జైలు సూపరింటెండెంట్ లేఖలో ఎన్నో తప్పులు..

రిమాండ్ ఖైదీ హీర్యానాయక్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ఎస్కార్ట్ సిబ్బందిని పంపించాలంటూ సంగారెడ్డి జైలు సూపరింటెండెంట్ రాసిన లేఖలోని అంశాలు కలకలం రేపాయి. వాటిపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. సాధారణంగా కేసు నమోదు చేసిన పోలీస్ యూనిట్ నుంచి ఎస్కార్ట్ అడగాలి. హీర్యానాయక్‌పై వికారాబాద్ యూనిట్‌లో కేసు నమోదవగా.. సైబరాబాద్ పోలీసులను ఎస్కార్ట్ పంపాలని కోరారు. ఆయనపై సైబరాబాద్ కమిషనరేట్‌లోని బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో 153/2024 క్రైమ్ నంబర్‌తో కేసు నమోదైనట్లు ఆ లేఖలో చూపారు. వాస్తవానికి ఆ కేసు ఓ రోడ్డు ప్రమాదానికి సంబంధించినది. ఆ కేసుతో హీర్యానాయక్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఆ కేసు మార్చి 19న 279 ఐపీసీ సెక్షన్‌తో నమోదైంది. అప్పట్లో బీఎన్ఎస్ చట్టమే అమల్లోకి రాలేదు. కానీ లేఖలో మాత్రం 191 బీఎన్ఎస్ చట్టం అని పేర్కొన్నారు.

లగచర్ల రిమాండ్ ఖైదీ సురేష్ ఫోన్లో మాట్లాడటంపై ప్రత్యేక విచారణ

లగచర్ల రిమాండ్ ఖైదీ సురేష్ ఫోన్లో ఎవరితోనో మాట్లాడిన విషయమై జైలర్ సంజీవరెడ్డిని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా సస్పెండ్ చేశారు. మల్టీజోన్ 2 ఐజీ సత్యనారాయణ కందిలోని కేంద్ర కారాగారం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. లగచర్ల కేసుకు సంబంధించి ఇదే జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న నిందితుడు(ఏ2) బి.సురేష్ ల్యాండ్ ఫోన్లో ఎవరితోనో మాట్లాడారన్నారు. 'హీర్యానాయక్‌కు గుండెనొప్పి ఉందని లాయర్లు, మీడియాకు సమాచారం ఇస్తే గంటలో బెయిల్ వస్తుంది..' అంటూ ఫోన్‌లో మాట్లాడిన తీరుపై తాము ప్రత్యేకంగా విచారణ చేస్తున్నామని ఐజీ వెల్లడించారు. అలాగే సూపరింటెండెంట్ రాసిన లేఖలోనూ తప్పులున్నాయని... వాటిని జైలు అధికారులు ఉద్దేశపూర్వకంగా చేశారా? పొరపాటు జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుండెనొప్పి వచ్చిన రైతుకు బేడీలు వేస్తారా: కేటీఆర్

లగచర్ల దాడి కేసులో రిమాండ్‌లో ఉన్న రైతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అరాచకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. గుండెనొప్పి వచ్చిన రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళతారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారమిక్కడ తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ... "సీఎం రేవంత్‌రెడ్డి మాటలు వినకపోవడమే గిరిజన రైతులు చేసిన తప్పా? తనపై దాడి జరగలేదని వికారాబాద్ కలెక్టర్ చెప్పారు. పోలీసులు మాత్రం రైతులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. కస్టడీలో రైతుల్ని చిత్రహింసలకు గురిచేశారు. బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదు. ఈ విషయంలో కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ వెంటనే సీఎం రేవంత్‌రెడ్డికి తగిన ఆదేశాలివ్వాలి. కేసులను వెనక్కి తీసుకొని గిరిజన రైతులను ఇళ్లకు పంపించాలని చెప్పాలి' అని కేటీఆర్ కోరారు. 'కొడంగల్ నుంచి నాంపల్లి కోర్టుకు 20 రోజులుగా పేపర్లను బదిలీ చేయలేదు. రిమాండ్ ఖైదీల్ని నెల రోజులుగా జైలులో ఉంచడం దుర్మార్గం' అని ఆక్షేపించారు.

యువ రాజసం

చాలా మంది చెస్ పండితుల దృష్టిలో ఫేవరెట్ అయినా కాస్త తడబడ్డాడు. తడబడి నిలబడ్డాడు. నిలబడి.. ఆధిక్యం సంపాదించాడు. ఆ ఆధిక్యం ఒక్క రోజులోనే కోల్పోయాడు. 13వ రౌండ్ ముగిసే సరికి ప్రత్యర్థితో 6.5-6.5తో సమంగా నిలిచాడు. ఫలితంగా అతడి సామర్థ్యంపై ఏవో సందేహాలు. పైగా ఆఖరి రౌండ్లో నల్లపావులతో ఆడాల్సిన పరిస్థితి. ముగింపు రౌండ్లో తెల్లపావులతో ఆడడం అనుభవజ్ఞుడైన ప్రత్యర్థి డింగ్ లిరెన్‌కు కలిసొచ్చే అంశం. ఈ నేపథ్యంలో గుకేశ్ కాస్త ఒత్తిడిలోనే ఉన్నట్లు కనిపించింది. కానీ ఉత్కంఠకు నిలుస్తూ, ఒత్తిడిని జయిస్తూ.. 14 రౌండ్లో లిరెన్‌ను ఓడించిన గుకేశ్.. 7.5-6.5 పాయింట్లతో విజేతగా నిలిచాడు. భారత క్రీడాభిమానులను సంబరాల్లో ముంచెత్తాడు. నాలుగు గంటలకుపైగా సాగిన ఆఖరి గేమ్ 58 ఎత్తుల్లో ముగిసింది. లిరెన్ ఘోర తప్పిదాన్ని గుకేశ్ పూర్తిగా సొమ్ము చేసుకున్నాడు. టోర్నీని ఓటమితో ఆరంభించిన గుకేశ్.. టైటిల్‌ను ముద్దాడడం గొప్ప విషయం.

ఆఖరి పోరాటం: 12వ రౌండ్లో గెలుపు ఇచ్చిన విశ్వాసంతో లిరెన్. చక్కని అవకాశం చేజారిందన్న బాధతో గుకేశ్. తెల్లపావులతో లిరెన్. నల్లపావులతో గుకేశ్. మ్యాచ్ టైబ్రేకర్‌కు వెళ్లొచ్చన్నది చాలా మంది నిపుణుల అంచనా. టైబ్రేకర్‌కు వెళ్తే లిరెన్‌కే కలిసొచ్చే అవకాశం. 14వ రౌండ్‌కు ముందు పరిస్థితిది. లిరెన్ తనకు బాగా అలవాటైన లండన్ ఓపెనింగ్‌ను కాదని రివర్స్ గన్‌ఫీల్డ్‌ను ఎంచుకున్నాడు. తద్వారా తనకు తేలికగా డ్రాకు అంగీకరించే ఉద్దేశం లేదని చాటి చెప్పాడు. ఓపెనింగ్‌లో గుకేశ్ కూడా బలంగానే కనిపించాడు. మిడిల్ గేమ్ వరకు ఆటగాళ్లిదరూ సమంగా నిలిచారు. లిరెన్ డ్రా చేసుకునే ఉద్దేశంతో కనిపించినా.. గుకేశ్ ఎండ్ గేమ్‌ను పొడిగించాడు. ఎండ్ గేమ్ మొదలయ్యేసరికి విశ్వనాథన్ ఆనంద్ లాంటి వారు కూడా గేమ్ డ్రా అవుతుందని అంచనా వేశారు. కానీ తెలివిగా పావులు కదిపిన గుకేశ్.. లిరెన్ పెద్ద తప్పు చేసేలా ఒత్తిడి చేశాడు. 55వ ఎత్తులో లిరెన్ ఏనుగును కదపడం గుకేశ్‌కు కలిసొచ్చింది. అవకాశాన్ని గుకేశ్ ఉపయోగించుకున్నాడు. లిరిన్ తప్పిదం తర్వాత ఆట ఎంతో సేపు సాగలేదు. చైనా గ్రాండ్‌మాస్టర్‌కు ఓటమిని అంగీకరించక తప్పలేదు.

గత పదేళ్లుగా ఈ క్షణం కోసం కల కన్నా. ఆరేడేళ్ల వయసు నుంచి ఇదే లక్ష్యంగా సాగుతున్నా. ఇప్పుడు స్వప్నం సాకారమైనందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి చెస్ ఆటగాడు ఈ కలను నిజం చేసుకోవాలనుకుంటాడు. ఇప్పుడు నేను దీన్ని అందుకున్నా. నాకంటే తల్లిదండ్రులు ఈ విజయం కోసం ఎక్కువగా ఎదురుచూశారు. అమ్మతో ఫోన్లో మాట్లాడుతూ ఏడ్చేశా. 2013 ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో కార్ల్‌సన్, ఆనంద్ పోటీపడుతుంటే చూశా. ఏదో ఒక రోజు ఆ అద్దాల గదిలో కూర్చుంటే బాగుంటుందని అనుకున్నా. ఇప్పుడు ఇక్కడికి చేరుకోవడం, కూర్చోవడం, పక్కనే భారత పతాకం ఉండటం నా జీవితంలోనే అత్యుత్తమ సందర్భం.

ఎన్నాళ్లకెన్నాళ్లకు

భారత్‌లో పుట్టి విశ్వవ్యాప్తమైన చదరంగంలో విదేశీ క్రీడాకారులదే ఆధిపత్యం. రష్యా, అమెరికా, నార్వే లాంటి దేశాల ఆటగాళ్లు ప్రపంచ టైటిళ్లు కొల్లగొట్టారు. మన దగ్గర చూసుకుంటే విశ్వనాథన్ ఆనంద్ మాత్రమే విశ్వ విజేతగా నిలిచాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అయిదు సార్లు ప్రపంచ చెస్ పీఠాన్ని అధిరోహించాడు. 2000వ సంవత్సరంలో తొలిసారి ప్రపంచ ఛాంపియన్ అయిన ఆనంద్.. చివరగా 2012లో ఆ హెూదాలో కొనసాగాడు. 2013లో కార్ల్‌సన్ చేతిలో ఓడిపోయాడు. అప్పటి నుంచి భారత్ నుంచి మరో ప్రపంచ ఛాంపియన్ కోసం దేశం ఎదురు చూస్తూనే ఉంది. ఇప్పుడా నిరీక్షణకు ముగింపు పలుకుతూ విషీని ఆరాధించే టీనేజర్ గుకేశ్ మరోసారి ప్రపంచ చెస్‌లో భారత ఆధిపత్యాన్ని చాటాడు.

"ఇదో గొప్ప ఘనత. 18 ఏళ్లకే ప్రపంచ ఛాంపియన్ అవడం చిన్న విషయం కాదు. విజయం తర్వాత అతని సంబరాలు చూస్తుంటే గొప్పగా అనిపించింది. ఇది వర్ధమాన క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నా"

విశ్వనాథన్ ఆనంద్

ఇదే మలుపు : గుకేశ్- లిరెన్ మధ్య 14వ గేమ్ డ్రా దిశగానే సాగింది. ఇద్దరి దగ్గర ఒక్కో ఏనుగు, ఒంటె ఉన్నాయి. లిరెన్ కంటే అధికంగా గుకేశ్ దగ్గర ఒక భటుడున్నాడు. అందరూ ఈ గేమ్ కూడా డ్రా అవుతుందని, విజేతను నిర్ణయించేందుకు టైబ్రేక్ తప్పదని అనుకున్నారు. కానీ 55వ ఎత్తులో లిరెన్ చేసిన తప్పిదం గుకేశ్‌కు కలిసొచ్చింది. లిరెన్ ఏనుగును త్యాగం చేసేందుకు ఎఫ్4 నుంచి ఎఫ్2కు కదిపాడు. వెంటనే ఆ ఏనుగును ఏనుగుతో గుకేశ్ చంపేశాడు. గుకేశ్ ఏనుగును లిరెన్ రాజుతో బయటకు పంపించినప్పటికీ.. ఆ వెంటనే రెండు ఒంటెలను ఇద్దరు ఆటగాళ్లు త్యాగం చేసుకున్నారు. ఇక లిరెన్ దగ్గర ఒక రాజు, భటుడు మాత్రమే మిగిలి, ఓటమి ఖాయం కావడంతో అతను నిష్క్రమించాడు.

జనగాం సహా నాలుగు జిల్లాల కలెక్టర్లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

జరిగింది. పరిహారం ఇచ్చే అంశం పరిశీలనలో ఉందని, నాలుగు నెలల్లో చెల్లిస్తామని అప్పుడు ప్రభుత్వం... కోర్టుకు తెలిపింది. అయితే ఏడాది దాటినప్పటికీ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించలేదంటూ కొండల్ రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు నాలుగు జిల్లాల కలెక్టర్లకు నోటీసులు ఇచ్చింది. ఈ పిటిషన్‌ను కోర్టు దిక్కరణ కింద ఎందుకు స్వీకరించకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొంది.

ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు

ఈ నెల 31వ తేదీలోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వస్తారని భావిస్తున్నానన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన నేతగా సభకు వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. మేడ్చల్, రంగారెడ్డి అక్రమార్కుల చిట్టాను త్వరలో విప్పుతామని హెచ్చరించారు.

లగచర్ల కేసులో అరెస్టై జైల్లో ఉన్న రైతును ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో బేడీలు వేయడం సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు. అదానీ విషయంలో ఇక వివాదం వద్దని... ఆయన ఇచ్చిన రూ.100 కోట్లను తమ ప్రభుత్వం వెనక్కి ఇచ్చిందని స్పష్టం చేశారు. హాస్టళ్లకు పెండింగ్ బిల్లులను ఈ నెల 31వ తేదీ లోగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఉక్కు కర్మాగారం గురించి ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలన్నారు.

అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలి: పొన్నం

అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి సభ్యుడు సభ విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యయుతంగా చర్చకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు ముగిశాయి.

అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ఈరోజుతో శిక్షణా తరగతులు ముగిశాయన్నారు. తెలంగాణ మూడో శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభా వ్యవహారాల శాఖ రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. శాసనసభ, మండలిలో సమర్థవంతంగా ప్రజల అంశాలు చర్చకు రావాలన్నారు.ప్రజల కోసం ఏం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయో అది నెరవేరే విధంగా సభ్యులంతా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలకు శాసనసభ వేదిక అన్నారు.

అభివృద్ధి పనులకు అనుమతులిప్పించండి

- మొదటి పేజీ తరువాయి

కేటాయింపు గురించి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు సాధనకు కృషి చేయాలని కిషన్‌రెడ్డిని సీఎం కోరారు. ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్), హైదరాబాద్ మెట్రో రెండో దశతో పాటు హైదరాబాద్, వరంగల్‌లలో సీవరేజీ, భూగర్భ డ్రైనేజీ ప్రణాళికలు, సింగరేణికి బొగ్గు గనుల కేటాయింపు అంశాలు వారి మధ్య చర్చకొచ్చాయి. మొత్తం రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి సహకారం అందేలా చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. దీనిపై త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటివరకు ఎన్‌హెచ్ఏఐ అనుమతి ఇవ్వలేదు. దక్షిణ భాగానికీ అనుమతి రాలేదు. ఆర్ఆర్ఆర్‌తో పాటు రేడియల్ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ హబ్‌లు, లాజిస్టిక్ పార్కులు, రిక్రియేషన్ పార్కుల వంటివి అభివృద్ధి చెందుతాయి. రూ.34,367.62 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆర్ఆర్ఆర్‌ను రెండువైపులా పూర్తిచేయడానికి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయండి" అని రేవంత్‌రెడ్డి కోరారు. "మెట్రో ఫేజ్-2లో భాగంగా నాగోలు నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట నియోపొలిస్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్ మధ్య మొత్తం 76.4 కి.మీ. నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 వాటాతో చేపట్టేందుకు కేంద్రం నుంచి సహకారం అందించాలి.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఇప్పటికే కోరాం. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణం, ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా. నిధుల మంజూరుతో పాటు అనుమతులకు కేంద్రం తరఫున సహకారం అందించాలి.

హైదరాబాద్ సీవరేజీ, వరంగల్ భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి..

హైదరాబాద్ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ. మేర సీవరేజీ నెట్‌వర్క్ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించాం. అమృత్-2 కింద గాని, ప్రత్యేక ప్రాజెక్టు కింద గాని దాన్ని చేపట్టేందుకు సహకరించాలి. రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ ప్లాన్‌కు రూపకల్పన చేశాం. రూ.4,170 కోట్లు వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్-2లో గాని, ప్రత్యేక పథకం కింద గాని చేపట్టేలా చేయూతనందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ అయిన సింగరేణి దీర్ఘకాలం పాటు మనుగడ కొనసాగించేందుకు గోదావరి లోయ పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలి.

వైసీపీలో మరో వికెట్ డౌన్.. మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

జగన్ కు పంపించారు. కీలక నేతలు వరుసగా పార్టీని వీడుతుండటంతో వైసీపీ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి.జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడించిన ఘనత గ్రంధి శ్రీనివాస్ కు ఉంది. 2019 ఎన్నికల్లో భీమవరం నుంచి పోటీ చేసిన పవన్ పై ఆయన విజయం సాధించారు. తద్వారా పార్టీలో జెయింట్ కిల్లర్ గా గుర్తింపు పొందారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు చేతిలో ఓటమిపాలయ్యారు.

ఆ తర్వాత నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రంధి శ్రీనివాస్ ఏ పార్టీలో చేరుతారనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు.

వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ అమోదం

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు.. అదే వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల్లో సంస్కరణలు తీసుకు వచ్చే ఉద్దేశంతో.. పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ బిల్లు తీసుకొచ్చింది. ఈ బిల్లుకు 2024, డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లును.. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. ఇందుకు అనుగుణంగా కేబినెట్ ఆమోదం పొందింది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందితే.. ఆ తర్వాత రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే మాత్రం.. దేశంలో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాత 100 రోజుల్లో అంటే.. 3 నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అదే విధంగా ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటర్ ఐడీ వ్యవస్థను కూడా రూపొందించాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ సూచనలు అమలు చేయాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 18లో సవరణలు చేయాల్సి ఉంటుంది. ఈ దిశగానూ కేంద్రం వడివడిగా అడుగులు వేస్తుంది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తర్వాత.. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై దృష్టి పెట్టనుంది కేంద్ర ప్రభుత్వం.

ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి

- మొదటి పేజీ తరువాయి

పెద్దయెత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఎన్ కౌంటర్ జరిగింది. మావోయిస్టులు కూడా ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు... మావోయిస్టులు ఎదరుపడ్డారు. దీంతో రెండు వర్గాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.

అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా, మావోలు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు కూడా దీటుగా స్పందించి ఎదురు కాల్పులతో బదులిచ్చాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.

అబూజ్ మఢ్ దట్టమైన అడవిలోని ఒక కొండ ప్రాంతం. ఇది నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. భౌగోళికంగా మావోయిస్ట్ లకు అత్యంత అనుకూలమైన ప్రాంతం. ఇక్కడికి చేరుకోవడం అత్యంత క్లిష్టతరం.

ఈ ప్రాంతాన్ని మావోయిస్టుల కార్యకలాపాలకు కేంద్రంగా పరిగణిస్తారు. చత్తీస్ గఢ్ కేంద్రంగా మావోయిస్ట్ ల ఏరివేత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించారు. మావోల జాడపై సమాచారం తెలిసిన వెంటనే సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి, ఎన్ కౌంటర్ లు చేపడ్తున్నారు. ఈ ఆపరేషన్ లో ఇప్పటికే చాలామంది మావోలు మృతి చెందారు

ఎవరి కోరిక సామీ: ప్రశాంత్ కిషోర్‌తో అల్లు అర్జున్ భేటీ..!?

- మొదటి పేజీ తరువాయి

ఏపీ ఎన్నికల సమయంలో నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డి తరఫున ఆయన ప్రచారం చేశారు. శిల్పా రవిచంద్ర బన్నీకి మిత్రుడు. ఈ నేపథ్యంలో బన్నీ తన సతీమణి స్నేహారెడ్డితో కలిసి వెళ్లి ప్రచారం చేశారు. దీనిపై మెగా ఫ్యామిలీ భగ్గుమంది. ఆ తర్వాత రెండు ఫ్యామిలీల మధ్య దూరం పెరిగింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బన్నీపై ట్రోల్స్ పెరిగాయి. ఒక దశలో పుష్ప%-%2 విడుదలపైనా అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. తర్వాత పుష్ప%-%2 రికార్డుల మోత మోగిస్తోంది. ఈ క్రమంలో అల్లు అర్జున్ నార్త్ లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదే తరుణంలో ఆయన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పీకే బన్నీకి సూచించినట్టుగా తెలుస్తోంది.

ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు

- మొదటి పేజీ తరువాయి

మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకుపొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మ

ఉచిత వైద్య సేవలు

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) డిసెంబర్ 12 : ప్రతి నెల రెండవ గురువారం స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారు, వన్ టౌన్ నందు ఉన్న స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత బి .పి , షుగర్ వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ వైద్య సేవలో డాక్టర్. రవితేజ బీపీ, షుగర్ వైద్య తనిఖీలు చేసి, ఉచితంగా మందులు అందిస్తున్నారు. డాక్టర్ సూర్య తేజ మాట్లాడుతూ, ఈ చలికాలంలో తగిన వ్యాయామం చేయాలని, క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, ఆహార నియమాలని పాటించాలని డాక్టర్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పుండరీకాక్షయ్య , ప్రసాద్ నాయుడు, కమల ప్రియ మొదలైన వైద్య బృందం పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య సేవలు చుట్టు ప్రక్కల వాళ్ళు అందరూ వినియోగించుకోవాలని సంస్థ అధ్యక్షులు అప్పారావు కోరారు.

సీఎం కప్ ఎంపికలో భాగంగా భద్రాచలంలో 16 వ తేదీన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,
పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు, తమ ఆధార్ కార్డ్ తీసుకొని 16-12-2024 ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు.
ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు ఇరవై మూడు సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు.
ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధించగలరు.ఈ పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

ఓణిల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న బట్టా విజయ్ గాంధీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,
బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామానికి చెందిన "బండారి విజయ"" కుమార్తె" "పద్మశ్వేరి "ఓణీల అలంకరణ వేడుక" సందర్భంగా వారి ఆత్మీయ ఆహ్వానాన్ని స్వీకరించి హాజరైనా పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు-మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, బోర్రా కృష్ణ, మిడియం శ్రీను, బోర్రా కాంచన రావు, వర్సా రాంబాబు, వర్సా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి.

● అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12, గ్రూప్ 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడాని కి అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాల ని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానం పై చీఫ్ సూపర్డెంట్లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ఈ నెల 15 మరియు 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాల్లో 13465 మంది అభ్యర్థులు గ్రూప్ టు పరీక్షకు హాజరుకానున్నారు అని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల 100% బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్లు అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓ ఎం ఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును సరిచూసు కోవాలన్నారు.అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడి కార్డును తప్పనిసరిగా సరి చూడాలన్నారు. ఉద్దేశించిన రూట్ లో మాత్రమే ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ పత్రాలు తీసుకువెళ్లాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వార్డులు, రూట్ అధికారులు, అబ్జర్వర్లు,ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖ జిల్లా అధికారులను ఆదేశించారు.

అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392919706 మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసిన 040-23542185,040-23542187 టోల్ ఫ్రీ నెంబర్ల కు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

ఈ అవగాహన సదస్సు లో గ్రూప్ 2 పరీక్షల కన్వీనర్ హరికృష్ణ మరియు డీఎస్పీ ఏఆర్ సత్యనారాయణ (గ్రూప్ 2 పరీక్షల పోలీస్ నోడల్ అధికారి) మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బి ఎస్ పి దుమ్ముగూడెం మండల అధ్యక్షులుగా పాయం ప్రసాద్ నియామకం.

● బహుజన కులాలు ఐక్యం కావాలి
● రాజకీయ అధికారంలో ఎవరి వాటా వాళ్లు తీసుకోవాలి.
● బహుజన్ సమాజ్ పార్టీ (బి ఎస్ పి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,దుమ్ముగూడెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ సందర్భంగా పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులుగా పాయం ప్రసాద్ కి నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసి మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ మూల సిద్ధాంతమైన ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే దీన్ని ప్రాతిపదికగా చేసుకొని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో అధిక జనాభా కలిగిన ఆదివాసులను రాజకీయాలలో జనాభాకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుంది దానిలో భాగంగానే బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రసాద్ గారిని నియమిస్తున్నామని అన్నారు పాయం ప్రసాద్ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తాడని బహుజన కులాలను ఐక్యం చేస్తాడని సమత సమాజ నిర్మాణం కై తోడ్పడుతాడని సామాజిక పరివర్తన ఉద్యమ రథాన్ని ముందుకు లాగుతాడని నమ్మకం ఉందని అన్నారు అంతే కాకుండా 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో భూములు ఘనులు నిధులు జనాభాకు తగినంతగా ఆదివాసులకు అందడం లేదని ఆ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదని అందుకని బహుజన సమాజ్ పార్టీ రాజకీయ అధికారంలోకి వచ్చాక ఐదవ షెడ్యూల్లోని అంశాలన్నీ పూర్తిగా అమలు పరుస్తుందని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత యువ నాయకులు శ్రీకాంత్

డిసెంబర్ 12 (సీ కే న్యూస్) చేగుంట : చెగుంట మండల్ ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామంలో దయల లక్ష్మమ్మ మరియు దయాల బాలకృష్ణ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్. 50కిలోల బియ్యం.అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పర్ర ఆగం, ఉల్లితిమైపల్లీ విలేజ్ ప్రెసిడెంట్ ఎర్ర రాజ్ కుమార్ ,సంద్రుగు వెంకటేష్ , సాయికుమార్, పండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఫ్రీ-మెట్రిక్ స్కాలర్షిప్.

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), డిసెంబర్ 12:
2024-25 విద్యా సంవత్సరం నకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు %ఎఎఎ. ౯వశ్రీఖఅస్ఖుఖువజూఖుంం.ఎస్త్రస్త.స్త్రశీజ.అఅ% అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. "న్యూ-స్కీం డేస్-స్కాలర్స్"ద్వారా 05 తరగతి నుండి 08 తరగతి వరకు చదువుతున్న బాలురకు రూ. 1000/- మరియు బాలికలకు రూ.1500/- సంవత్సరమునకు మంజూరు అవుతాయని, మరియు "రాజీవ్ విద్యా దీవెన స్కీం"ద్వారా 9 మరియు 10 తరగతులు చదువుతున్న డేస్-స్కాలర్స్ కు రూ.2,250/- మరియు హాస్టలర్స్ కు రూ. 4,500/- సంవత్సర మునకు మంజూరు అవుతాయని అన్నారు.
కావున విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువ పత్రములు మరియు బ్యాంకు పాస్ పుస్తకముల తో పైన తెలిపిన వెబ్సైట్ ద్వారా ఈ స్కీం నందు ఈనెల 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం, ఐటీడీఏ పీవో బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,తెలంగాణ ప్రజా ప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం వారి సంరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్యశాఖా వారి చొరవతో చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 వాహనాన్ని గౌరవ ఐటీడీఏ పీవో రాహుల్ సమన్వయంతో రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్యాధికారులు దివ్య, నగేష్ ఇతర సంబధిత అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది బాబూరావు, ఉమా రాణి, శ్రీదేవి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలకు గుర్తింపే జాతీయ స్థాయి అవార్డు.

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,పాల్వంచ లోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికెట్ తో ప్రశంసించిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.
పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లబించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ సోమరాజు దొర, సూపరింటెండెంట్ మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ లతో పాటు పలువురు డాక్టర్లు ను సన్మానించారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ల తో సమానమని, రోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. వైద్య సేవలు పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కొత్వాల కోరారు.
ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాస్, ఉండేటి శాంతివర్ధన్, ప్రసాద్, మల్లేష్, దేవా, రాములి, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12, ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే ను నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ మరియు నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన లతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ లు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తుదారు లు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నచో అటువంటి దరఖాస్తుల ను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తులు యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మండల మరియు గ్రామ స్థాయిలో ఎన్ని దరఖాస్తులు ఉన్నవి నివేదికలు తయారు చేసుకొని ఎక్కువ దరఖాస్తులు ఉన్నచోట సర్వేకు అదనపు సిబ్బందిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవోలు ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థలం గుర్తించి త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15,16 తేదీలలో గ్రూప్ టు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 15 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ – 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ – 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 4 పరీక్ష జరగనుందని తెలిపారు.

జిల్లాలో మొత్తం (13465) మంది అభ్యర్థులు (38) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్–2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (38), డిపార్ట్మెంటల్ అధికారులు (38), అబ్జర్వర్ లు (40), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (12), బయోమెట్రిక్ అధికారులు (43), ఐడెంటిఫికేషన్ అధికారులు (134), ఆరు రూట్లలో ఆరుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించ రాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందు బాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్య వేక్షించాలన్నారు. 40% డైట్ చార్జీలు పెంచి నందున పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.

కిష్టారం ఓసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాల తో కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాను సారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారు లకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్థవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా గురువారం కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం మీటింగ్ ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు.

ఈ సందర్భంగా కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల ను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేశారు.

అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రమణారావు, మేనేజర్ బి. రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, సంక్షేమ అధికారి వి.సందీప్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ ఏ.కిషోర్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ జి.బాలాజీ, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

32వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలి కందుల నాగరాజు

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) డిసెంబర్ 12 : జివిఎంసి 32వ వార్డులో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని

విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు జివిఎంసి అధికారులను కోరారు.గురువారం ఉదయం జివిఎంసి ఏఈ శివ తేజశ్విని తో కలిసి కందుల నాగరాజు

32వ వార్డులో నేరెలు కోనేరు, చలవతోట, ఏడుగుళు ళ,అల్లిపురం మార్కెట్, కర్నాల్ వీధి లలో పర్యటించారు.ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ 32వ వార్డులో చాలా పెండింగ్ సమస్యలు ఉన్నాయని అన్నారు.ఇక్కడ డ్రైనేజి సమస్యలతో పాటు వీధి లైట్లు, వీధి రోడ్లు అలాగే ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని చెప్పారు.ఈ వార్డు పర్యటనలో పలు ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రాంత సమస్యలను ఏఈ కి వివరించారు. సాధ్యమైన మేరకు ఈ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ శివతేజస్విని వర్క్ఇన్స్పెక్టర్ గిరిబాబు ,బిజెపి నాయకులు శాలివాహన, సిపిఐ బుజ్జి, అదిబాబు, కుమారి,శ్రీదేవి, కోదండమ్మ, 32వ వార్డు ఇంచార్జ్ కందుల బద్రీనాథ్ కందుల కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు.

- విద్యానగర్ కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డ.
- ఆక్రమ బహులాంతస్తుల నిర్మాణాలు పట్టించుకోని పంచాయతీ అధికారులు.
- మామూళ్ల మత్తులో పడి అన్ని మర్చిపోతున్నారు అంటూ గుసగుసలు.
- పంచాయతీ అధికారులను అడుగుతే అవునా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.
- చుంచుపల్లి మండలం లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 12,విద్యానగర్ గ్రామ పంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాల కు అడ్డగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం అడ్డు అదుపు లేకుండా నిర్మిస్తున్న సంబంధిత అధికారులు నోరు మెదపని వైనం. జి ప్లస్ త్రీ కట్టే వరకు అధికారులు నోరు మెదపరు ..చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. 1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఆ ఏరియాలో తిరిగే పంచాయతీ బిల్ కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అవేమీ కంట పడకపోవడం ఆశ్చర్యకరం. అధికారుల కు మామ్మూళ్లు సమర్పిస్తే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి. అలా చూసి చూడనట్లుగా వదిలేయడం వలన అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టం పట్ల అవగాహన కల్పించాలి.

అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం సంబంధిత అధికారుల తో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మాన్పించాలన్నారు. కళాశాలో మరియు నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు మరియు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.

ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థాయిర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు మరియు ఇతర మానసిక ఒత్తిడిలకు గురి అయ్యే విద్యార్థులకు ప్రత్యేకంగా 14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెలి మానస్ కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ ఆర్ డి.ఎస్.పి సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మరియు ట్రైస్ మేనేజ్మెంట్ అధికారి ఆదిశేషు, అన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బర్త్డే సంబరాలో పాల్గొన్న ఎమ్మెల్యే.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 12. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దోనూరు ప్రతాపరెడ్డి ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని . ఓర్సు అంజయ్య మనవడి పుట్టిన వేడుకలో పాల్గొని బర్త్డే శుభాకాంక్షలు తెలిపిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఓర్సు అంజయ్య కుటుంబ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు అంజయ్య అభిమానులు పాల్గొన్నారు

సిద్దిపేట జిల్లాకు పూర్తి స్థాయి ఈడిని నియమించండి

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కోరిన కాంగ్రెస్ నాయకులు

డిసెంబర్ 12(సీ కే న్యూస్) చేగుంట :

తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు.ఈ సంధర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచన్ని అందజేశారు.సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు.దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని

ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూత్ కాంగ్రెస్ జిల్లా

ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరుల ఉన్నారు.

నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 12.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బత్తిని నాగేష్ నూతనంగా ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం గృహప్రవేశం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రెండవ మార్గశిర లక్ష్మీవారం

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) డిసెంబర్ 12 : బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో తేది.02-12-2024న ప్రారంభించబడిన మార్గశిరమాసోత్సవములలో బాగముగా నేడు రెండవ లక్ష్మీవారం అనగా తేది.11-12-2024 బుధవారం అర్ధరాత్రి గం..12.01 ని..లకు వేదమంత్రముల నడుమ, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పంచామృతాభిషేకములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజలో 20 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పూజ అనంతరము భక్తులకు అమ్మవారి ప్రసాదములు యిచ్చుట జరిగినది. నేటి సాయంత్రం అనగా తేది.12-12-2024 లక్ష్మీవారం శ్రీ అమ్మవారి పంచామృతాభిషేకంలో 10 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ మార్గశిరమాసోత్సవములు సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేలాది మంది భక్తులకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పరేషన్ వారి సహకారముతో మంచినీరు సరఫరా చేయుట జరిగినది. నేడు అనగా తేది. 12-12-2024న 5000 మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగినది. మరియు భక్తులకు సౌకర్యార్థం క్యూలైన్సు నందు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయుట జరిగినది. భక్తులు శ్రీ అమ్మవారిని త్వరితంగా దర్శించుకొన్నందుకు ఎటువంటి యిబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయుట జరిగినది.

శ్రీ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు:1. స్థానిక శాసన సభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్,2. వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్

ఉచిత వైద్య శిభిరం:-డి.ఏం. %ఉ% హెచ్.ఓ. వారి ఆదేశములతో నగరంలో గల ప్రాధిమిక ఆరోగ్య కేంద్రంల నుండి నియమింపబడిన సిబ్బందిచే భక్తులకు ఉచిత వైద్య శిభిరాలు ద్వారా వైద్య సేవలు అందించుట జరిగినది.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవార్కి క్షీరాభిషేకం:-శ్రీ అమ్మవారి

దేవస్థానంలో ప్రతి శుక్రవారం నిర్వహింపబడు క్షీరాభిషేక సేవ రేపు ఉ.8.00 లకు నిర్వహింపబడును. కావున ఆసక్తి గల భక్తులు రేపు పై సదవకాశం సద్వినియోగపరచుకోనవలసినదిగా కోరడమైనది. ఈ పూజా రుసుము రూ. 1116/-. సాంస్కృతిక కార్యక్రమం:-

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నేటి సాయంత్రం 7.00 గంటల నుండి 9.00 గంటల వరకు సందీప్, కళారాధన డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం ప్రదర్శించబడినది.

మార్గశిర మాస ఉత్సవములు పూజ టిక్కెట్ల బుకింగ్:-శ్రీ క్రోధినామ సంవత్సర మార్గశిర మాస ఉత్సవములు తేది 02-12-2024 నుండి 30-12-2024 వరకు ఈ దేవస్థానంలో నిర్వహించు మార్గశిర ప్రత్యేక పూజలు నిర్వహించబడును. 1) మార్గశిర పంచామృతాభిషేకం రూ :7,500/- (లక్ష్మీవారం) 2) మార్గశిర పంచామృతాభిషేకం రూ:2,500/- (లక్ష్మీవారంల మినహా మిగిలిన రోజులు) 3) మార్గశిర క్షీరాభిషేకం :1,116/-(ప్రతి శుక్రవారం) పై పూజలను ముందస్తుగా బుక్ చేసుకొనదలచిన భక్తులు ఆన్ లైన్ ద్వారా %ఎఎఎ.ఖజ్ఞ్పఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ. అఅ% నందు బుక్ చేసుకొనగలరు (లేదా)

యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, మెయిన్ రోడ్, విశాఖపట్నం.

అకౌంట్ నెంబర్ : 0608 100 11006691 %×ఖీూజ ఎశీఎవ ఖదీ×చీ%080608లో చెల్లించ వచ్చును. ఆన్ లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసిన వారు మీ యొక్క ట్రాన్సేక్షన్ వివరాలు పూజ జరిపించవలసిన వారి పేరు గోత్ర నామాలు పూర్తి చిరునామా %×ణ వఅసీశీ-వశీఝుఖుఝుఏస్త్రశీజ.అఅ% ద్వారా పంపవచ్చును. టికెట్లు పొందవలసిన వారికి దేవాలయ కౌంటర్ల నందు కూడా టికెట్లు ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు అందుబాటులో ఉండునని తెలియజేయడమైనది. ఏ విధమైన దేవస్థానం సిబ్బంది లేదా ప్రైవేట్ వ్యక్తుల యొక్క వ్యక్తిగత ఖాతాలకు లేదా ఫోన్ పే మొదలగు ఖాతాలకు టిక్కెట్ల కొనుగోలు విషయమై నగదును బదిలీ చేయరాదని తెలియజేయడమైనది.

బుద్ధ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) డిసెంబర్ 12 : రైల్వే న్యూ కాలనీ రెసిడెన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్ధ ధ్యాన మందిరంను విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కె . ఎమ్. హైస్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు .ఈ సందర్భంగా అసోసియేషన్ ఏర్పాటు చేసిన బుద్దుని విగ్రహం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు చేపట్టిన మంచి కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి అజ్ఞానానికి, కష్టాలకి కారణాల్ని , వాటి నుంచి విముక్తి పొందడానికి మార్గాన్ని తెలుసుకున్న మహనీయుడు బుద్ధుడు అని అన్నారు. శాంతియుత సమాజానికి బాటలు వేసిన ఆయన బోధనలు పట్ల ప్రపంచం ఆకర్షితులు అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి లీలావతి, కూటమి సీనియర్ నాయకులు అక్కిరెడ్డి జగదీష్, కూటమి అధ్యక్షులు రమణారావు, గురు గోవింద్, నాగమణి , వాకింగ్ అసోసియేషన్ కమిటీ, స్థానిక ప్రజలు, జనసేన పార్టీ నేతలు మర్రివేముల శ్రీనివాస్ , అలేఖ్య , రాజు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై సినీనటుడు మోహన్ బాబుచేసిన దాడిని ఖండించిన ఎపిజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసులునాయుడు

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) డిసెంబర్ 12 : మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్‌బాబు చేసిన దాడిని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసులునాయుడు. వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పి అర్జునరావు లు తీవ్రంగా ఖండించారు . సినీనటుడు మోహన్ బాబు ఇంట్లో జరుగుతున్న వివాదాలను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు, స్వయంగా దాడి చేయడమే కాకుండా, బౌన్సర్లను, గూండాలను, రౌడీలను పెట్టి దాడి చేయడం దారుణం అని దాడి చేయడాన్ని ఖండించారు . తన కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించు కోవడం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నేపథ్యంలో జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా వార్తలు సేకరించే క్రమంలో మోహన్ బాబు ఇంటికి వెళితే స్వయంగా మోహన్ బాబు భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. జర్నలిస్టుల పై దాడికి పాల్పడిన అందరిపై ప్రభుత్వం తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లింగరాజు పల్లి గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 12.లింగరాజుపల్లి గ్రామంలో పొద్దుటూరుకు వెళ్లే రోడ్డు నుండి లింగరాజుపల్లి చెరువు కాడికి వెళ్లే మట్టి రోడ్డు దాదాపు 400 ఎకరాలకు వెళ్లే దారి గుంతలు గుంతలుగా ధ్వంసమై ఉన్న రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే గౌరవ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడగగానే ఈ యొక్క రోడ్డు మరమ్మతుకు 4 లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది అట్టి రోడ్డుకు ఈరోజు మట్టి పోయడం ప్రారంభం చేశాం కావున గ్రామస్తులందరూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడిగె నర్సింహా మాజీ సర్పంచ్ బొడిగె మైసయ్య గంధమల్ల గోపాల్ గంధమల్ల నర్సింహా నీళ్ల పాండు గంగదారి యాదయ్య మునుకుంట్ల ఎల్లయ్య నీళ్ల శ్రీను బొడిగె వెంకటేశం పెదగొని రాజు పాముకుంట్ల భాస్కర్ బొడ్డుపల్లి మహేష్ గంగదారి నర్సింహా బొడిగె రాములు కదిరేని రాజయ్య బొడిగె అంజయ్య గంగదారి కిష్టయ్య బొడిగె సాంబయ్య గంగదారి సత్యనారాయణ మునుకుంట్ల మల్లేశం పెదగొని నర్సింహా సౌట కిరణ్ బండిగారి విశాల్ లోడే మహేష్ ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు

గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
- ఆడ పిల్లల రక్షణపై అవగాహన కల్పించాలి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 12:జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అబార్షన్లు ఎక్కడ జరుగుచున్నాయో చూసి, ఫిర్యాదులు నమోదు చేసుకొని అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. నెలకొకసారి తనిఖీలకు తగిన ప్రణాళిక తయారుచేసి కార్యాచరణ చేయాలని తెలిపారు. కేసులు ఎక్కువగా ఎక్కడ నమోదు అవుతున్నాయో దృష్టి పెట్టి అక్కడ ఆడ పిల్లల రక్షణ (సేవ్ ది గర్ల్ చైల్డ్) పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆడపిల్ల పట్ల వివక్షత పై చర్చ జరిపి చైతన్యం తేవాలన్నారు. టీచర్స్, పేరెంట్ సమావేశాల్లో ఆడ పిల్లల రక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఉదాహరణగా చూపాలన్నారు.

రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, బస్ స్టేషన్, మునిసిపల్ కార్పొరేషన్ తదితర జనసమ్మద్ద ప్రదేశాలలో హోర్డింగ్స్ పెట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో నందు పోస్టర్స్, కరపత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని అన్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారులు ప్రజలకు భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన పెంచి, ఆడపిల్ల పుట్టిన తల్లికి మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా గిఫ్ట్, స్వీట్ బాక్స్ లు పంచి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాలలో గల ఆశ లు గర్భిణీ స్త్రీ లను గుర్తించే క్రమంలో ఎవరైనా అబార్షన్ చేయించుకొంటే వారి పూర్తి వివరాలను తెలుసుకొని, అవగాహన కల్పించాలని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి, అబార్షన్ జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. మన జిల్లాలో కాకుండా పక్క జిల్లాల నుండి ఆర్ఎంపి లు ఇక్కడ అబార్షన్ చేయిస్తున్నారని వారికి డాక్టర్లు సహకరించి, తగిన కమీషనలు ఇస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టి, తగిన అవగాహన కల్పించి ఆడపిల్లను రక్షించాలని అన్నారు. మండలంలో, గ్రామాల్లో, అన్ని శాఖ ల సమావేశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడాలని అన్నారు.

సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సెల్ కె వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ సెల్ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు, ఆడపిల్ల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, ఫోగ్ససి డా. రహేనా బేగం, డెమో సాంబశివరెడ్డి, జాగృతి ఎన్జిఓ కుముదిని తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాకు పూర్తి స్థాయి ఈడిని నియమించండి

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కోరిన కాంగ్రెస్ నాయకులు

డిసెంబర్ 12(సీ కే న్యూస్) చేగుంట :తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు.ఈ సంధర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచన్ని అందజేశారు.సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు.దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని

ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరుల ఉన్నారు.

పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం ను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించ బడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించ బడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఇట్ట కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి అర్చకులు, సిబ్బంది. పాల్గొన్నారు.

ఈ నెల 15 న దేవాలయంలో చండీహోమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" తేది:15.12.2024, ఆదివారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీ హోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీ హోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను

భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు. ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.

నాణ్యమైన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- లాభసాటి పంటల దిశగా రైతులు దృష్టి సారించాలి
- రైతులకు ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి
- కూసుమంచి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 12:
కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను పరిశీలించి తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం కూసుమంచి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించిన కలెక్టర్, ఎంత ధాన్యం వచ్చింది, ధాన్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, ఎంత దిగుబడి వచ్చింది, ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ఎలా జరుగుతుంది? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని, మిల్లుల దగ్గర ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వస్తుందని అన్నారు.
రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ పంటలో ఎటువంటి లేబర్ ఖర్చు ఉండదని, వాతావరణ సమస్యలు ఉండవని, ఎకరానికి లక్ష కంటే అధికంగా ఆదాయం వస్తుందని, దీనిపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహిస్తామని రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు.
కూసుమంచి గ్రామంలో వరద సహాయం క్రింద పోయిన పొలాలకు పరిహారం అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

నిర్వాసితులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- కాలనీలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి
- నగరంలోనే అత్యంత విలువైన ప్రాంతంగా రఘునాథపాలెం మండలం అభివృద్ధి
- రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి రఘునాథ పాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 12: రైల్వే మూడవ లైన్ క్రింద ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు, వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి గురువారం మంత్రి, రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైల్వే 3వ లైన్ క్రింద పూర్తిగా ఇండ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం కూడా అందించామని అన్నారు.
నిర్వాసితులు ప్రభుత్వం అందించిన ఇంటి పట్టాలతో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, వీరికి అవసరమైన త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్తు మొదలగు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అమరావతి వెళ్ళే జాతీయ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఈ ప్రాంతంలో వస్తాయని, ఇక్కడ భూములకు మంచి ధరలు పెరుగుతాయని అన్నారు.
యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు సమీపంలోనే నిర్మాణం అవుతున్నాయని, మీ పిల్లలు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఇక్కడ సమీపంలోనే కలెక్టరేట్ ఉన్నదని, వైద్య కళాశాల, ఆసుపత్రి వస్తాయని, ఈ ప్రాంతం చాలా విలువ కలిగిన ప్రాంతం అవుతుందని అన్నారు.
ఖమ్మం నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాల్లో ఇళ్లను కోల్పోయే వారికి సైతం నగరం చుట్టూ మంచి స్థలాల్లో చూసి ఇంటి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కార్పొరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సి ఏం కప్ లో యూనివర్సల్ ప్రభంజనం

తల్లాడ డిసెంబర్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : గత రెండు రోజులుగా డోనబోస్కో స్కూల్ లో జరిగిన మండల స్థాయి సి ఏం కప్ పోటీలలో స్థానిక యూనివర్సల్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు .మల్లారం పంచాయతీ కింద ఆడిన యూనివర్సల్ విద్యార్థులు ప్రతి ఆటలోనూ తమ టీం ను ముందంచంలో నిలిపింది. యూనివర్సల్ విద్యాలయానికి చెందిన 18 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక అయ్యాయి. ఖో లో, జిగిషా, భార్గవి, సాయి శ్రీ వర్షిని, రమ్యశ్రీ, తన్మాయ్, అరవింద్ కుమార్, కౌశిక్ జిల్లాస్థాయికి ఎంపిక కావటం తో పాటు కబడ్డి లో భార్గవి, రమ్య, జిగిషా ఎంపిక అయ్యారు. వాలీబాల్ లో దివ్యశ్రీ, శ్రీజ, భార్గవి,గోపీచంద్,లాంగ్ జంప్ లో భార్గవి, జిగిషా, రన్నింగ్ లో సాయి చరణ్, భార్గవి ఎంపిక అయ్యారు. గెలిపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ టి కె ప్రసన్నన్, వ్యాయమ ఉపాధ్యాయుడు మీది నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు అభినందిచారు

ఉగాది నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- మునిసిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్ 32, 36 లు సీసీ రోడ్డు, డ్రైన్, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 12: ఉగాది నాటికి చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నర్తకి థియేటర్ రోడ్డులోని డివిజన్ 32, 36 లో రైల్వే నిధులు 3 కోట్ల 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, కాలువలు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పైప్ లైన్ నిర్మాణ పనులలో నాణ్యమైన సామాగ్రి వినియోగించాలని అన్నారు. డ్రైయిన్ లైన్ నేరుగా ఉండాలని, ఇక్కడ వేసే సిసి రోడ్లు పది కాలాల పాటు ఉండాలని మంత్రి ఆదేశించారు. పోల్ షిఫ్టింగ్, లైటింగ్ పూర్తయిన తరువాత సిసి రోడ్లు, డ్రైయిన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.
పనులను 3 నెలలో పూర్తి చేయడమే లక్ష్యంగా కాంట్రాక్టర్ కు పనులు అప్పగించాలని, ఉగాది నాటికి వచ్చి చూస్తే పనులు పూర్తయి ఉండాలని అన్నారు
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే సర్పంచ్ ఎన్నికలు పోలింగ్ స్టేషన్లు పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 12, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో సర్పంచ్ ఎన్నికలు రానున్నడంతో పోలింగ్ స్టేషన్లు పరిశీలన కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి పోలింగ్ స్టేషన్లు ప్రజలకు అనుకూలంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఏమైనా ఉంటే వాటిని మార్చి వేరే చోట పెట్టాలని ప్రతి పోలింగ్ స్టేషన్లో పరిశీలించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తన ఓటు హక్కును వినియోగించుకునేల సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీఓ జి.ముత్యాలరావు, సూపర్డెంట్ ఈశ్వర్, కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, యువజన నాయకులు కోలా శశికాంత్,సిపిఐ పార్టీ మండలం సహాయ కార్యదర్శులు, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కెనపల్లి నాగేంద్రబాబు, బిజెపి మండల కార్యదర్శి కోలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ఆదర్శవంతంగా నమునా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మేస్త్రీలకు అవసరమైన శిక్షణ ఇక్కడే అందించేందుకు ఏర్పాట్లు

ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి, డిసెంబర్ 12:
ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం కూసుమంచి మండలం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించేందుకు గల అవకాశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మించేందుకు మంచి స్థలం ఉండాలని అన్నారు. ప్రజలు వచ్చి ఇక్కడ నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని అన్నారు.
మేస్త్రీలకు అవసరమైన శిక్షణ కూడా ఇదే ప్రాంతంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మోడల్ హౌస్ సంబంధించిన ఫ్లెక్సీలు ఇంటి శంకుస్థాపన బోర్డు పక్కనే ఏర్పాటు చేయాలని అన్నారు. లబ్దిదారుల ఎంపిక జరుగుతున్నదని, మరో నెల రోజుల తరువాత ఇండ్ల గ్రౌండింగ్ జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ నరసింహా రావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఇన్చార్జి తహసిల్దారు డి. కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులన్నింటి శాస్త్రీయ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక...

- రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమీషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్
- కమీషన్ సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేక పోయిన వారు నేరుగా హైదరాబాద్ కమీషన్ కార్యాలయంలో అందజేయవచ్చు.. ఏకసభ్య చైర్మన్
- కలెక్టరేట్ లో బహిరంగ విచారణ చేపట్టిన ఎస్సి ఏకసభ్య కమీషన్ చైర్మన్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 12: షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు.
పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు, వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను కమీషన్ కు సమర్పించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు.
షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 450 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు.
అనంతరం చైర్మన్ ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని ఎస్సి కాలనీ ని సందర్శించి, అక్కడి ప్రజల స్థితిగతులను పరిశీలించారు. ఉపాధికి చేపడుతున్న పనుల గురించి, ప్రభుత్వం నుండి పొందుతున్న సహాయం గురించి, పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం కలుగుతుందని చైర్మన్ తెలిపారు.
అంతకుముందు ఎస్సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ కు ఎన్ఎస్పీ అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి సంక్షేమ అధికారులు కె. సత్యనారాయణ, అనసూయ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి కార్పొరేషన్ ఇడిలు నవీన్ బాబు, ఉపేందర్ రావు, రాష్ట్ర కార్యాలయం సూపరింటిండెంట్ సజ్జన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని జస్టిస్ షమీమ్ అక్తర్ కు కృష్ణార్జున్ రావు వినతి..

తల్లాడ, డిసెంబర్, 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రకటించిన విధంగా ఎస్సి వర్గీకరణ తక్షణమే చేపట్టాలని కృష్ణార్జున్ కల్చరల్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు, తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన దంతనపల్లి కృష్ణార్జున్ రావు వినతిపత్రం అందించారు. గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కమిషన్ డాక్టర్ జస్టిస్ అక్తర్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. దేశ అత్యంత న్యాయస్థానం ఏ తీర్పు ఇచ్చిందో ఆ తీర్పును తక్షణమే అమలు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఎస్సీ కులాల్లోని మాదిగలతో పాటు 51 ఉప కులాలు వెనుకబడి ఉన్నారని, వారి ఆర్థిక స్వావలంబన కోసం వర్గీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ లేకపోవడం వల్ల ఆ కులాలన్ని అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, ప్రస్తుతం వర్గీకరణ చేసి అందరికీ సమాన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాట ప్రకారం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగినప్పుడే సమ సమాజం అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పురు కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మీ సేవలో కొత్త సేవలు...

-తహసీల్దార్ అద్దంకి నరేష్

సీకే న్యూస్ పినపాక నియోజకవర్గం డిసెంబర్ 12,నేటి నుండి అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త సేవలు పౌరులకు పరిపాలనా ప్రక్రియలను సులభతరం చేయడం అవసరమైన సర్టిఫికేట్లు, ప్రయోజనాలను త్వరగా పొందడంలో సహాయపడతాయని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు.

1. గాప్ సర్టిఫికెట్ – రెవెన్యూ శాఖ: గాప్ సర్టిఫికెట్ విద్యార్థులకు చదువులో గ్యాప్‌ను ధృవీకరించడానికి లేదా వారి విద్యలో వచ్చిన విరామాన్ని నిర్ధారించడానికి జారీ చేయబడుతుంది.
2. పౌరుల పేరులో మార్పు – రెవెన్యూ శాఖ: ఈ సేవ ద్వారా పౌరులు వారి పేరులో మార్పు లేదా సరిచేయడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
3. స్థానిక అభ్యర్థి సర్టిఫికెట్ – రెవెన్యూ శాఖ: స్థానికతను నిర్ధారించడానికి ఈ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది, ఇది నియామకాలు ఉద్యోగ ప్రవేశాలకు ఉపయోగపడుతుంది.
4. అల్పసంఖ్యాక సర్టిఫికెట్ – రెవెన్యూ శాఖ: వ్యక్తి మైనారిటీ కులానికి చెందినవారని ధృవీకరించడానికి ఈ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. ఇది పథకాలు, విద్యా అవకాశాలు మరియు రిజర్వేషన్లు పొందడానికి అవసరం.
5. సర్టిఫికేట్ల పునర్ముద్రణ (ఆదాయం %ఉ% కులం) – రెవెన్యూ శాఖ: ఆదాయం సర్టిఫికెట్ మరియు కులం సర్టిఫికెట్ (ఒక సంవత్సరం లోపల) పునర్ముద్రణకు ఈ సేవ అందుబాటులో ఉంటుంది.
6. క్రీమీ లేయర్ %ఉ% నాన్–క్రీమీ లేయర్ సర్టిఫికేట్లు – రెవెన్యూ శాఖ: ఈ సర్టిఫికేట్లు బ్యాక్వర్డ్ క్లాసెస్ బిసి ల కు చెందిన వ్యక్తుల సామాజిక–ఆర్థిక స్థితిని నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. క్రీమీ లేయర్ సర్టిఫికెట్ ఎక్కువ ఆదాయ వర్గానికి సంబంధించిన వారిని చూపిస్తుంది, కానీ నాన్–క్రీమీ లేయర్ వారు ప్రభుత్వ రిజర్వేషన్లు పొందడానికి అర్హత కలిగి ఉంటారు.
7. సీనియర్ సిటిజన్ల నిర్వహణ కేసుల పర్యవేక్షణ వ్యవస్థ – (వికలాంగులు, సీనియర్ సిటిజన్లు %ఉ% ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం) ఈ సేవ వృద్ధులకు సంభందించిన సమస్యలను పర్యవేక్షించడానికి మరియు పరిష్కరించడానికి కృషి చేస్తుంది.
8. మానవులు/పశువుల హత్యకు సంబంధించి అడవి జంతువుల వల్ల పరిహారం – అటవీ శాఖ: అడవి జంతువుల కారణంగా జరిగిన మానవ లేదా పశువుల మరణాలకు సంబంధించిన బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి ఈ కొత్త సేవ అందుబాటులోకి వచ్చింది.
9. సా మిల్/టింబర్ డిపో లైసెన్స్ %ఉ% పునరుద్ధరణ – అటవీ శాఖ: సా మిల్లు మరియు టింబర్ డిపోలను స్థాపించడం, పునరుద్ధరించడం కోసం లైసెన్స్ పొందడం ఇప్పుడు మీ సేవ ద్వారా సులభతరం చేయబడింది. తహశీల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు

వైభవంగా మహా పడిపూజ

18వ పడి గుండా నరసింహారావు గురు స్వామికి కొబ్బరి చెట్టు వితరణ

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 12,స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ బస్టాండ్ సెంటర్లో గుండా నరసింహారావు 18వ పడి గురుస్వామి స్వగృహము నందు అత్యంత వైభవంగా మహా పడిపూజ పూజామహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 19వ పడి ధరావత్ తావూరియా గురుస్వామి కొబ్బరి చెట్టును 18 వ పడి గుండా నరసింహారావు గురుస్వామికి వితరణ చేశారు. అనంతరం మండలంలోని గురు స్వాములను శాలువా తో సన్మానించారు.

చిరువ్యాపారులు రోడ్డుకు దూరంగా విక్రయించాలి

- ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి
- మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు

పెబ్బేరు డిసెంబర్12 (సి కే న్యూస్)చిరు వ్యాపారులు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చౌరస్తాలో రహదారిపై విక్రయించకుండా రోడ్డుకు దూరంగా విక్రయించాలని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు వ్యాపారస్తులకు సూచనలు చేశారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి గురువారం కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు.రోడ్డుపైన వ్యాపారస్తులు పండ్లు కూరగాయలు ఇతర వస్తువులు పెట్టుకోవడం వల్ల వాహనదారులకు ప్రయాణికులకు పాదాచార్లకు ఇబ్బందికరంగా ఉంటుందని రోడ్డుకు దూరంగా పెట్టుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

గిరిజన పంట పొలాలను గుర్తించి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలి.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 12.

గిరిజన గ్రామాలలోని గిరిజన రైతుల సౌకర్యార్థం పీ.ఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజన పంట పొలాలను గుర్తించి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఫారెస్ట్, కరెంట్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు,ఐకెపి సిబ్బంది సమన్వయంగా సబ్ స్టేషన్ మూడు కిలో మీటర్ల పరిధిలో ఉన్న పోడు భూములకు సంబంధించిన గిరిజన రైతుల భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పే విధంగా పూర్తిస్థాయి లో సర్వే చేసి త్వరితగతిన ప్రతిపాదనలు అందజేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియా పరిధి లోని ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాల లో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90% బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణ తో పాటు గిరిజన

గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడ వచ్చని అన్నారు. సంబంధిత అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాల లో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పని సరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సభ్యులకు సొంత పొలాలు ఉండాలని ఫారెస్ట్ వివాదాలు ఉన్న పొలాల జోలికి వెళ్లొద్దని, అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఈ మెగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యమని దీని వలన ఫారెస్ట్ వారికి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. అలాగే కొన్ని గిరిజన గ్రామాలలోని ముఖ్యంగా దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో కొండ రెడ్ల గిరిజనులకు పౌడర్ పట్టాలు అందడం లేదని దరఖాస్తులు వస్తున్నాయని, 2005 ముందు ఉన్న వారిని గుర్తించి వారికి పౌడర్ పట్టాలు అందించడానికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలని అన్నారు. శుక్రవారం నాడు ఎఫ్ ఆర్ ఓ లు మీ దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్ల దగ్గర బీట్ ఆఫీసర్లను పంపించి మారుమూల గిరిజన గ్రామాలలో పోడుకు సంబంధించిన గ్రామాల యొక్క వివరాలు సేకరించి ఆ గ్రామాలలో కరెంట్ సౌకర్యం కల్పించే విధంగా వెసులుబాటు కల్పించాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సేకరించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, రెడ్ కో జీఎం మహేందర్ రెడ్డి, ఎస్ ఓ భాస్కరన్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఫారెస్ట్, వ్యవసాయం, విద్యుత్ శాఖ అధికారులు, ఐకెపి ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ లేదంటున్న కాంగ్రెస్ నాయకుల్లారా

తెలంగాణ మహిళలకు మీరు క్షమాపణలు చెప్పాల్సిందే

- ఇటలీ నుంచి వచ్చిన సోనియమ్మకు బతుకమ్మ తెలియదేమో.... తెలంగాణలో పుట్టిన మీకు కూడా బతుకమ్మ గురించి తెలియదా?
- బతుకమ్మ పండుగకు రెండు చీరలు అన్నారు... తెలంగాణ తల్లి విగ్రహం లో బతుకమ్మనే లేకుండా చేశారు
- కోదండరాం మీకు ఎమ్మెల్సీ ఇచ్చి మీ చేతులకు సంకెళ్లు వేశారా?
- తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ బతుకమ్మ ప్రాశస్త్యాన్ని అన్ని తెలియజేసింది మీరు కాదా?
- మరి బతుకమ్మ విగ్రహం ఏర్పాటులో కోదండరాం మౌనం వహించడం దేనికి సంకేతం
- అసలు బతుకమ్మ లేదంటున్న కాంగ్రెస్ నాయకులారా... గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మరియు మహిళా శాసనసభ్యులు బతుకమ్మ ఆడ లేదా?
- క్షమాపణలు చెప్పకుంటే మిమ్మల్ని తెలంగాణ ప్రజలు రోడ్లపై తిరగనియ్యరు
- తెలంగాణ భవన్ లో బతుకమ్మ లేదన్న కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలపై మీడియా సమావేశంలో ఫైర్ ఐన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

సి కే న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 12

తెలంగాణ ప్రాంతంలో అసలు ఎవరు బతుకమ్మ ఆడరు, తెలంగాణ ఇండ్లలో అసలు బతుకమ్మనే లేదు, బతుకమ్మ అనేది కేవలం బీఆర్ఎస్ పార్టీ తెచ్చింది అని , తెలంగాణలో 70 శాతం మంది అసలు బతుకమ్మనే ఆడరని, మేమైతే ఎప్పుడు గ్రామాలలో బతుకమ్మను చూడలేదని బెల్లం నాయక్, అద్దంకి దయాకర్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి లు చేస్తున్న ఈ వ్యాఖ్యలను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ అర్థం లేని మాటలు, అర్థరహితమైన మాటలు, ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితుల్లో చేస్తున్న వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ వచ్చిన తర్వాత అధికారికంగా ప్రకటించిన తర్వాత అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఎంతో ఘనంగా బతుకమ్మ సంబరాలు కుల మతాలకతీతంగా ఎంతో ఘనంగా జరుపుకున్నారని, సద్దుల బతుకమ్మ ఎందుకు జరుపుకుంటారో కూడా, దసరా పండుగ ప్రత్యేకత కూడా తెలియని, తెలంగాణ పట్ల విచక్షణ జ్ఞానము లేని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ తెలంగాణ సంస్కృతిని దెబ్బతీస్తున్నారని అన్నారు. కేవలం తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రసారమాధ్యమాల్లో ప్రచారం అయిన విషయం కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అన్నారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి అసలు నువ్వు ఇంతకు తెలంగాణలోనే పుట్టావా, పుడితే తెలంగాణలో బతుకమ్మ పండుగ, తెలంగాణ మహిళలందరూ ఎంత ప్రత్యేకంగా జరుపుకుంటారో తెలియదా అని ప్రశ్నించారు. ఈ బతుకమ్మపై కాంగ్రెస్ నాయకులందరూ ఎక్కడ చర్చ పెట్టిన మేము సిద్ధమేనని, అందుకు మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ప్రపంచంలో ఉన్న ఎందరో ప్రజలు బ్రతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ ఆచారాలను పాటిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులకు మాత్రం బతుకమ్మ కనిపించడం లేక బతుకమ్మపై అర్థరహిత మాటలు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తిరిగినప్పుడు బతుకమ్మ గురించి చాలా చక్కగా వివరించి, బతుకమ్మ ప్రాశస్త్యాన్ని తెలంగాణ ప్రజలకు తెలియజేసిన కోదండరాం కాంగ్రెస్ నాయకులు బతుకమ్మపై చేస్తున్న నీచ నికృష్టపు మాటలకు ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మీకు సంకెళ్లు వేశారా అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ గురించి అద్భుతంగా కోదండరాం వర్ణించిన వీడియో ప్రదర్శించారు. మొన్నటి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ వారు బతుకమ్మ సంబరాలు చేసిన విషయం అప్పుడే మర్చిపోయారా అంటూ, గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, మరియు మహిళా శాసనసభ్యులు కూడా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆడిన విషయం మర్చిపోయారా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఇలాంటి వ్యాఖ్యలకు తెలంగాణ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో తెలంగాణ మహిళల పట్ల గౌరవంతో తెలంగాణ లో బతుకమ్మను అధికారికంగా ప్రకటించి బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగకు రెండు చీరలు ఇస్తామని తెలంగాణ మహిళలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీరే కదా బతుకమ్మ పండుగకు చీరలు ఇస్తామన్నది, తెలంగాణ మహిళలు చీరలు అడిగినంత మాత్రాన అసలు బతుకమ్మ పండుగనే లేదనే విషయం మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకే చెల్లిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళల ఔన్నత్యాన్ని కించపరుస్తూ, బతుకమ్మ పండుగనే లేదని కించపరుస్తూ ఇటలీ సంస్కృతికి తెరలేపుతున్నారని ఘాటుగా విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు తెలంగాణ మహిళలోకం మీకు కచ్చితంగా సమాధానం చెప్తారని, తెలంగాణ సంస్కృతిని కించపరిచే ఎవరిని రోడ్లపై తిరగనీయకుండా చేస్తారని, మీరు కచ్చితంగా తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాల్సిందేనని అన్నారు. అసలు తెలంగాణ సంస్కృతిని కాదని మీకు తెలంగాణలో తిరిగి హక్కు లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో ఉన్న బతుకమ్మను తీసివేసి, చేతి గుర్తుకు ఓటు వేయాలనే దిశగా బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఇటలీ నుంచి వచ్చిన సోనియమ్మకు బతుకమ్మ గురించి తెలియకున్నా, తెలంగాణలో పుట్టిన మీ కన్నా బతుకమ్మ గురించి తెలియదా అంటూ ఎద్దేవా చేశారు.

రంగారెడ్డి జిల్లా, యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా నియమితులైన భారత కవి నరేందర్

శుభాకాంక్షలు తెలిపిన బి బి జె షాద్ నగర్ అధ్యక్షులు వేంకటేష్

సికే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 22

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కోందుర్గు మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భారత కవి నరేందర్ కి రంగారెడ్డి జిల్లా, యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా నియమితులై సందర్భంగా షాద్ నగర్ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు వేంకటేష్, స్వామి,జగన్ నాయకులు కలిసి అభినందిస్తూ ఘనంగా శాలువాతో సన్మానించారు.మా జాతి బిడ్డ ఇంకా ఉన్నంతమైన పదవులు పొంది రాజకీయంలో అంచలంచలుగా ఎదగాలని సంఘం నాయకులు కోరుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

గోసేవతో ఎంతో పుణ్యఫలం లభిస్తుంది

గోశాలకు గడ్డిని దానం చేసిన నర్మదా పౌల్ట్రీ ఫార్మ్ యజమాని కట్టా రవి కుమార్

సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 12

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు కోసం సోలిపూర్ కు చెందిన నర్మద పౌల్ట్రీ ఫార్మ్ యజమాని కట్ట నర్మద రవికుమార్ దంపతులు ఒక లోడు వరిగడ్డి దానం చేశారు. అలాగే గోరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సకల దేవతల శుభాశీస్సులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా గోశాలకు వరిగడ్డిని దానం చేసిన కట్టా రవికుమార్ దంపతులను 6 వార్డు కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలం గౌడ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

లక్ష్యసాధనకు విద్యార్థులు నిర్విరామంగా కృషి చేయాలి.....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
మున్నేరు వరద బాధితులకు రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా అందించిన వరద సహాయక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 12: నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం నయా బజార్ జూనియర్ కళాశాల కాంప్లెక్స్ లో రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు అందించిన వరద సహాయక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మున్నేరు వరదల్లో సర్వస్వం కోల్పోయిన విద్యా సంస్థలకు 3 లక్షల 87 వేల 600 రూపాయలతో చేసిన ప్రహరీ గోడల నిర్మాణం, మరుగుదొడ్ల మరమ్మత్తులు, ల్యాబ్ నెలకొల్పుట, కోల్పోయిన ఫర్నిచర్ తిరిగి ఆయా సంస్థలకు అందించుట, వంట సామాన్లు, డ్యూయల్ డెస్క్ లు అందించుట వంటి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, రోటరీ క్లబ్ గవర్నర్ కే. శరత్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో 20 ఫీట్ల వరద వస్తే ఈ సంవత్సరం 40 ఫీట్ల వరద వచ్చిందని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్ లు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛందంగా వచ్చి పని చేశారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

వరదల కారణంగా దెబ్బతిన్న ఖమ్మంను విడతల వారీగా బాగు చేసుకుంటున్నామని అన్నారు. వరదల సమయానికి ఉన్న పరిస్థితి నుండి నేడు పాఠశాలను తీర్చిదిద్ది నందుకు రోటరి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. స్వార్థంతో కాకుండా మా ఖమ్మం, మా పిల్లలు అని నమ్మి పని చేసినందుకు మనమంతా అద్భుతమైన స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాలుగా పెద్ద ఆలోచనలను పెట్టుకోవాలని, దాని సాధన కోసం ప్రతి రోజూ కొంత శ్రమ చేయాలని, ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో కూడా మన లక్ష్యాలను మర్చిపోవద్దని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తరువాత మనతో పాటు మరో నలుగురిని బాగు చేసే దిశగా పని చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ జిల్లా గవర్నర్ కే. శరత్ చౌదరి మాట్లాడుతూ, రోటరీ అనే సంస్థ ప్రపంచవ్యాప్తంగా పోలియో వ్యాక్సిన్ కోసం 19 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. ప్రపంచంలో పోలియో లేకుండా చేసేందుకు రోటరీ పని చేస్తుందని అన్నారు. రోటరీ నిమ్స్ సమన్వయంతో 900 మంది పిల్లలకు హార్ట్ ఆపరేషన్స్ జరిగాయని, మరో సంస్థతో సమన్వయం చేసుకుంటూ 1100 మంది పిల్లలకు ఆపరేషన్లు చేయించామని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని సమాజం కోసం మంచి పనులు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవ్, పి. సాంబ శివరావు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు విసిరెడ్డి బాల కోటి రెడ్డి, డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో చొక్కాణి ఉత్సవానికి ఏర్పాట్లు...

శ్రీకాళహస్తి,సికె న్యూస్ ప్రతినిధి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం చొక్కాణి ఉత్సవం జరగనుంది. ఇందుకోసం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తాటి చెట్టును నరికి ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేసి అలంకారానికి సిద్ధం చేస్తున్నారు. తమిళ కార్తీక మాసంలో అరుణాచలంలో జ్యోతి వెలిగించే సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. తాటి చెట్టును ఏర్పాటు చేసి పైన భరణి దీపాన్ని వెలిగించి చెట్టుకు వివిధ రకాల అలంకరణ చేసి తగలబెడతారు. ఈ ఉత్సవం కోసం గురువారం ఆలయంలో జ్ఞాన ప్రసూనాంబ సన్నిధిలో భరణి దీపాన్ని వెలిగించారు. గురువారం సందర్భంగా దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు...

తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

తిరుపతి తిరుమల సికె న్యూస్ ప్రతినిధి తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి గురువారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గధా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది.

వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తుపానుకు జాగ్రత్తలు తీసుకోండి... ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచన...

శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి పెంగల్ తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆడియో సందేశం ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, గుంటలు నిండిపోయి ఉన్నాయని, గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు కూడా చెరువులను పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలకు నీళ్లు వస్తే రెవెన్యూ అధికారులు పునరావాసం కల్పించాలని, దేవస్థానం ఆధ్వర్యంలో భోజనం సరఫరా చేయాలని తెలిపారు. వాగులు వంకలు ఉధృతంగా పారుతున్నాయని, దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరిగినా టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ ఫోన్ చేస్తే సహాయం అందుతుందని తెలిపారు...

అయోమయంలో తెలంగాణ రైతాంగం

కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం కోల్పోతున్న తెలంగాణ ప్రజలు
రైతులకు రుణ మాఫీ ఎటుపాయే
రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
కేశంపేట బీజేపీ సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కుమ్మరి మహేష్

సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 12: కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రత్యేకమై హామీ రైతు రుణమాఫీ. ఏకకాలంలో 2 లక్షల వరకు మాఫీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఏకకాలంలో మాఫీ చేయడం అన్న మాటను పక్కన పెడితే, విడతలవారీగా చేస్తున్న రైతు రుణమాఫీ కూడా పేదలకు కావడం లేదు. గత వారం రోజుల కిందట పాలమూరు బహిరంగ సభలో కొన్ని కారణాలవల్ల రైతులకు రుణమాఫీ కాని వారికి రెండు లక్షల వరకు చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు బ్యాంకు వారు రైతులపేర్లను మాత్రమే చూపించి ఇప్పటివరకు బ్యాంకులో రుణమాఫీ డబ్బులు జమకలేదు. రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ ఎన్ని రోజులు గడుపుతారు. రైతులు ఆందోళన చెందుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దీనిని దృష్టిలో పెట్టుకొని అతి త్వరలో రైతులకు రుణమాఫీ డబ్బులు బ్యాంకులో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

అలాగే మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు 2500 రూపాయలు మరియు విద్యార్థులకు స్కూటీలు మరియు కొత్తగా పెళ్లయిన వారికి లక్ష రూపాయల మరియు తులం బంగారం అమలు చేసి ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చగలరని కేశంపేట భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కుమ్మరి మహేష్ డిమాండ్ చేశారు...

బహిరంగ సభను విజయవంతం చేయండి

అన్నమయ్య జిల్లా పీలేరు సికె న్యూస్ ప్రతినిధి పీలేరు పట్టణంలో సర్పంచ్ హబీబ్ భాషా మత గురువుల ఆధ్వర్యంలో ఈ నెల 15న రాయచోటిలో జరిగే

జేమియా.ఓలామా ఏ హిందీ జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జాతీయ ఐక్యతకు దేశ ప్రజల సమానత్వానికి. దేశ సమగ్రత కోసం ఈ కార్యక్రమం చేపట్టనున్నట్టు హబీబ్ భాషా తెలిపారు అనంతరం సభకు సంబంధించి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు

ఘనంగా అన్నం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు.

చిలకలూరిపేటు సికె న్యూస్ ప్రతినిధి నాదెండ్ల మండలం గణపవరం లోని తులసివనం వృద్ధాశ్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అన్నా%శీ% శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో శ్రీనివాసరావు , వర్ధిల్లాలని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు దడబడ పుల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్ , మండలమైనార్టీ మోర్చా అధ్యక్షులు పోతవరం సుభాని, కార్యాలయం కార్యదర్శి గుమ్మ బాలకృష్ణ, అటుసుమల్లి వెంకటేశ్వరరావు ,కుప్పం కళ్యాణదుర్గారావు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శిజోలాపురం రాయుడు, సాల్మన్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముసుగేశారు... మరిచారు... వీరభద్రునికి "విముక్తి" ఎప్పుడో...?

- 16 కాళ్ల మండపంలో "ముసుగు'తో దర్శనం...

శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఇది. ఆలయ ప్రధాన ద్వారం కంచు గడపలకు పక్కనే ఉండిన అధికార నంది (వీర భద్రుడు) పక్కకు ఒరిగిపోవడంతో దానిని తొలగించి ముసుగేసి16 కాళ్ల మండపంలో భద్రం చేశారు. సుమారు నెల రోజులుగా విగ్రహం అక్కడే ఉంది. గత ప్రభుత్వ హయాంలో విగ్రహం పక్కకు ఒరగడంతో అధికారులు కర్రలు అడ్డు పెట్టి, దారాలతో కట్టి అలాగే ఉంచేశారు. తిరిగి ప్రతిష్టించడానికి వీలుగా అధికారులు నెల రోజుల క్రితం తొలగించి 16 కాళ్ల మండపంలో భద్రపరిచారు. ఆ తర్వాత దాని విషయం మర్చిపోయారు. ఈ ఆలయ నిర్మాణం 4 శతాబ్దంలో ప్రారంభమై 14వ శతాబ్దానికి పూర్తయిందని శాసనాలున్నాయి. ప్రధాన ద్వారం వద్ద వీరభద్రుడిని (అధికార నంది) ఏర్పాటు చేయడానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయంలోకి వెళ్లి వచ్చే సామాన్య భక్తులకే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఆయన ఆశీర్వాదం ఇస్తారని ప్రతీతి. మంత్రులు, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రయోజనం కలగాలంటే అధికార నంది ఆశీస్సులు ఉండాలి. అయితే గత నెల రోజులుగా అధికారం నంది కనిపించడం లేదు. తల్లిదండ్రులు ఆహ్వానించక పోయినా దక్ష ప్రజాపతి చేసే యాగానికి వెళ్లిన సతీదేవి తన భర్త అయిన శివుడిని నిందించడంతో భరించలేక అగ్నికి ఆహుతి అయింది. ఆ విషయం తెలుసుకున్న పరమశివుడు తన జటాజూటం నుంచి వీరభద్రుని సృష్టించి... యాగాన్ని ధ్వంసం చేయించి... దక్ష ప్రజాపతిని వధింప చేశాడు. ఈ సందర్భంగా ఆయన శరభ శరభ అంటూ చేసిన వీరంగం ధాటికి ఎవరూ తట్టుకోలేక పోయారు.

ఆలయంలో అధికార నందిని తొలగించి ముసుగేశారని తెలుసుకున్న ఉన్నతాధికారులు, ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు శ్రీకాళహస్తి ఆలయానికి రావడానికి అనుమానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వీరభద్రుడు విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని భక్తులు కోరుతున్నారు...

జనసేన ఆధ్వర్యంలో అన్నదానం...

శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. డొక్కా సీతమ్మను స్ఫూర్తిగా తీసుకున్న జనసేన పార్టీ నాయకులు ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదానం చేశారు. 22వ వారం అన్నదానం చేస్తున్నట్లు జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్, జ్యోతిరావు, చిరంజీవి, హేమంత్, మునిచంద్ర, సాయి, గురు తెలిపారు.